జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 25 ఆగస్టు 2026 పేజీలు:13





## కాంగ్రెస్ సిద్ధాంతాలకే జీవితం అంకితం వెంపటి శ్రీనివాస్

**హాలియా,ఆగస్టు24(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేంపటి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల కోలాహలం మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు స్వీకరించారు.

వివరాలు 2లో

# చిప్పలపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన - ఎమ్మెల్యే వేముల వీరేశం

**నార్కట్ పల్లి :ఆగస్టు 24(ప్రజా జ్యోతి)**

నకిరేకల్ నియోజవర్గం నార్కెట్‌పల్లి మండలం చిప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమాఖ్య సంఘం భవనం, ఓపెన్ జిమ్‌ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

మిగతా 2 లో







# ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి..

- బీఎల్‌వోలు తప్పనిసరిగా సభలకు హాజరు కావాలి..
- వీడియో కాన్ఫరెన్స్‌లో... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.
- ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి..
- ముసాయిదా ఓటరు జాబితాలో తప్పులను గుర్తించి సరిచేయాలి..
- ఇప్పటివరకు 5,500 మంది ఓటర్లకు నోటీసులు..
- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ ఆగస్టు 24,(ప్రజా జ్యోతి):**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు.సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సభల్లో బీఎల్‌వోలు తప్పనిసరిగా పాల్గొనాలని, ఫారం-6, 7, 8 అందుబాటులో ఉంచాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాలోని పేర్లను చదివి వినిపించి, తప్పులు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం సరిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ..

మిగతా 2 లో

# టెన్త్,ఇంటర్ మెమోలు పోయాయి

**గరిడేపల్లి,ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన కారింగుల విజయ్ కుమార్‌కు చెందిన టెన్త్, ఇంటర్మీడియట్ మెమోలు పోయాయి.ఆగస్టు 10వ తేదీన గరిడేపల్లి నుంచి కుతుబ్‌షాపు రం వెళ్తుండగా మార్గమధ్యంలో మెమోలు పోయినట్లు విజయ్ కుమార్ తెలిపారు.టెన్త్ పరీక్ష హాల్‌టికెట్/రిజిస్టర్ నంబర్ 2130101523,ఇంటర్మీడియట్ పరీక్ష హాల్‌టికెట్/రిజిస్టర్ నంబర్ 2352206191 అని పేర్కొన్నా రు.మెమోలు ఎవరికైనా కనిపిస్తే మానవతా దృక్పథంతో తనకు అందజేయాలని,లేదా సమీప పోలీస్‌స్టేషన్‌లో,సంబంధిత విద్యాసంస్థలో అప్పగించాలని కోరారు.మెమోలు లభించిన వారు 9346712886 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

# చిప్పలపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు మహిళా సాధికారతకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ సిద్ధాంతాలకే జీవితం అంకితం వేంపటి శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.పట్టణంలో పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి వేంపటి శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని పలువురు నేతలు కొనియాడారు.ఈ వేడుకల సందర్భంగా పేదలకు అన్నదానం,వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తనపై అభిమానం చూపి వేడుకలను జరిపిన నాయకులకు,కార్యకర్తలకు శ్రీనివాస్ ధన్యవాదాలు తెలుపుతూ..కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కందుల మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంపాటి శ్రీనివాస్,నకిరేకంటి సైదులు,మజాహర్ మొహినుద్దీన్,కొమ్మనబోయిన శేఖర్,కుకడాల ఆంజనేయులు, కోట నాగిరెడ్డి,యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి..



మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ఎస్ఐఆర్‌లో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 5,500 మందికి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వారికి త్వరలో జారీ చేస్తామన్నారు. ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించి ఓటరు జాబితాను పరిశీలించాలని, సభలపై ప్రజలకు ముందుగానే విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా బోనాల వేడుకలు

**గరిడేపల్లి,ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**

మండలంలోని కల్మలచెరువు గ్రామంలోని నాలెడ్జ్ స్కూల్‌లో సోమవారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే లా నిర్వహించిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో,ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి.పాఠశాల కరెస్పాండెంట్ బొల్లగాని నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు తెలంగాణ సంస్కృతి,సంప్రదా యాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో బోనాల వేడుకలు నిర్వహించి నట్లు తెలిపారు.విద్యార్థులు అమ్మవారి, పోతరాజుల వేషధారణలతో ఆకట్టుకు న్నారు.విద్యార్థినులు సంప్రదాయ దుస్తు లు ధరించి బోనాలను శిరస్సుపై ఎత్తుకు ని ఊరేగింపుగా పాల్గొన్నారు.డప్పు మేళాలు,కోలాటాలు,నృత్య ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి,కళ్యాణి, సంధ్య,అలేఖ్య,బోధనేతర సిబ్బంది నాగయ్య,మట్టమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి: ఎమ్మెల్యే వేముల వీరేశం

**నార్కట్ పల్లి ఆగస్టు 24 ప్రజా జ్యోతి**

నార్కట్‌పల్లి మండలం తొండ్లాయి, నెమ్మాని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# పోలీసు సిబ్బంది ఆర్థిక క్రమశిక్షణతో ఉండాలి

## - బెట్టింగ్‌లు,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

## - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

పోలీసు సిబ్బంది స్వీయ నియంత్రణ, ఆర్థిక క్రమశిక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూచించారు.సమాజ భద్రతతో పాటు పౌరుల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు,సిబ్బందితో ఎస్పీ నరసింహ ప్రత్యేక సంక్షేమ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందికి వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, కుటుంబ ఆర్థిక భద్రత, ఆరోగ్యం,స్వీయ నియంత్రణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు సమావేశానికి హాజరై క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు యూనిఫాంకు సమాజంలో ఎంతో గౌరవం ఉందని, కఠినమైన శిక్షణ పొందిన పోలీసులు తమ ప్రవర్తనతో ఇతరులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. అధిక లాభాల ఆశతో భద్రత లేని పథకాలు, అనధికారిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని సూచించారు.బెట్టింగ్‌లు, చెడు అలవాట్లు, సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.అనవసర విలాసాల కోసం అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని, సిబ్బంది దీర్ఘకాలిక ప్రయోజనాలు, కుటుంబ ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పిల్లలకు ఉన్నత విద్య అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని



అన్నారు.నిరంతరం ఒత్తిడితో కూడిన విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని ఎస్పీ సూచించారు.చట్టాన్ని పరిరక్షించే పోలీసు సిబ్బంది ఎలాంటి తప్పులు, నేరాలకు పాల్పడకుండా నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు.వ్యక్తిగతంగా లేదా వృత్తిపరంగా ఏవైనా సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి నిర్భయంగా తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం శాఖ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ నరసింహ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, అడ్మిన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నారాయణరాజు, ప్రవీణ్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ చీఫ్ మేనేజర్ అరుంధతి, ఫైనాన్షియల్ అసిస్టెంట్ మేనేజర్ రామిరెడ్డితో పాటు జిల్లాలోని పలువురు ఎస్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ

**మిర్యాలగూడ, ఆగస్టు 24,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణం లోని కోర్టు ప్రాంగణంలో సోమవారం బార్ అసోసియేషన్‌ఆధ్వర్యం లో న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు.బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి న్యాయవాది హెల్త్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ,వారి ఆరోగ్య భద్రతకు రక్షణగా నిలుస్తున్నారని తెలిపారు. అదే విధంగా 202627 సంవత్సరానికి కూడా హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కొనసాగిం చారని పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో హెల్త్ కార్డులను న్యాయవాదులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల ద్వారా అనారోగ్యం లేదా అత్యవసర వైద్య పరిస్థితులు ఎదురైన సమయంలో న్యాయవాదులు ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా, అర్హత మేరకు మెరుగైన వైద్య సదుపాయాలను పొందే అవకాశం ఉంటుందనివివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ లింగంపల్లి అంజయ్య తొలి హెల్త్ కార్డును అందుకొని ఆనందం వ్యక్తం చేశారు. హెల్త్ కార్డుల ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కూడా వైద్య సేవలు పొందే



అవకాశం ఉండటం న్యాయవా దులకు ఎంతో ఉపయోగకరమని పలువురు న్యాయ వాదులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈసరం కరుణాకర్,ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య,జాయింట్ సెక్రటరీ రాయారపు భాస్కర్,కోశాధికారి రెడ్డిపల్లి సైదులు,కేంద్ర ప్రభుత్వన్యాయవాదులుమట్టయ్యదుపాటి,గూడూరు శ్రీనివాస్, ధనావత్ రాజశేఖర్, డి. బాలునాయక్,మస్తాన్ అలీ,ఎం.డి.ఇక్బాల్, పేయ్యల ప్రసాద్, విగ్రహాల సుధాకర్, కొంక వెంకన్న తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

## - సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన- రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి,మొరిశెట్టి నివేదిత లక్షాది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజలకు మెరుగైన రహదారులు,పారిశుధ్యం,డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,రాష్ట్ర,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డు అభివృద్ధే మా లక్ష్యం

## - 34వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 34వ వార్డులో కౌన్సిలర్ తహెర్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి పనులను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు.ప్రజలకు మెరుగైన రహదారులు,డ్రైనేజీ,తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని,రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

## - వార్డు ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 29వ వార్డులో కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా శిబిరంలో నిర్వహిస్తున్న నేత్ర పరీక్షలను పరిశీలించి,వైద్య సిబ్బందితో మాట్లాడారు.అనంతరం వారు మాట్లాడుతూ కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమాజ సేవా దృక్పథంతో శిబిరాన్ని ఏర్పాటు చేసిన కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్‌ను, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ముఖ్యంగా 40 సంవత్సరాలు పైబడిన వారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకుని, సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

మంగళవారం 25 ఆగస్టు 2026

# ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

## - కుడకుడ ఎస్సీ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ తన్వీర్ హుస్సేన్ పరిధిలోని కుడకుడ ఎస్సీ కాలనీలో నూతనంగా చేపట్టనున్న తాగునీటి పైప్‌లైన్ పనులకు సోమవారం వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు, రహదారులు,డ్రైనేజీ తదితర మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తామని అన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,రాష్ట్ర,జిల్లా,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలంటూ...!

## - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి




**దామరచర్ల, ఆగస్టు 24,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలంటూ సోమవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్, వీరన్న నాయక్ లు మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడానికి గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. పాఠశాలలో టాయిలెట్స్ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థినులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని పాఠశాలల్లో నీళ్ల సౌకర్యం లేదని ఆరోపించారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలంటూ గతంలో అనేక పర్యాయాలు అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడు లేడని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై అధికారులు ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా



అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్, గర్ల్స్ కన్వీనర్ ఝాన్సీ, చంటి, వంశీ, తరుణ్,పవన్, దత్తు,అబి తదితరులు పాల్గొన్నారు.

# 26 న తిరుమల గిరి లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

## - ఎస్ కృష్ణ వేణి

**తుంగతుర్తి(తిరుమలగిరి),ఆగస్టు 23,(ప్రజా జ్యోతి):**



తుంగతుర్తి నియోజక వర్గ ప్రజలకోసం ఈ నెల 26న న తిరుమల గిరి లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ రక్షణ సేన నియోజక వర్గ ఇంచార్జి సూరారపు కృష్ణవేణి సోమవారం ఒక పట్టణంలో తెలిపారు.సింధు హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆధ్వర్యం లో,కృష్ణవేణి ఫౌండేషన్, శంకరయ్య విజ్ఞాన కేంద్రం తో కలిసి చేస్తున్న హెల్త్ క్యాంప్ లో ప్రముఖ వైద్యుల బృందం క్యాన్సర్, కార్డియాక్, గైనిక్ తదితర సమస్యలతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు. తిరుమల గిరి పట్టణం లోని ఫాతిమా స్కూల్ లో జరిగే హెల్త్ క్యాంప్ నియోజక వర్గం లో ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కంటి చికిత్స పొందిన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణీ

**నకిరేకల్, ఆగస్టు 24: ప్రజా జ్యోతి**

ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో చికిత్స పొందిన పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షల నుంచి ఆపరేషన్ల వరకు, అనంతరం అవసరమైన కంటి అద్దాలను సైతం ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సేవలను నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కంటి అద్దాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే వేముల వీరేశానికి, ఉద్దీపన ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇది ప్రింట్ మీడియా కాలమ్‌కు సరిపోయేలా కుదించి





ప్రజాజ్యోతి

మంగళవారం 25 ఆగస్టు 2026




# విచ్చలవిడిగా వెలుస్తున్న వెల్ నెస్ సెంటర్లకి , గంజాయి కి అడ్డుకట్ట వేయాలంటూ...!

**మిర్యాలగూడ, ఆగస్టు 24,(ప్రజాజ్యోతి):**

విచ్చలవిడిగా పెరిగిపోతున్న వెల్ నెస్ సెంటర్లు, గంజాయి అక్రమ రవాణా, వినియోగాలను కట్టడి చేయాలంటూ భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ వన్ టౌన్ ఆధ్వర్యంలోసోమవారం మిర్యాలగూడ ఇన్చార్జి డిఎస్పి రవి కి వినతి చేశారు. బిజెపి వన్ టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంటుగిరి, కొంగరి వెంకటరమణ ల ఆధ్వర్యంలో చేసిన ఫిర్యాదులో అక్రమ వెల్నెస్ సెంటర్ లు ద్రావణం పేరిట లావుగా ఉన్న వారిని సన్నగా చేస్తామని అమాయక జనాన్ని నమ్మించి ప్రజల సొమ్ముతో,ఆరోగ్యంతో చెలగాటమాడుతూ గొలుసు కట్టు వ్యాపారం ఎదెచ్చగా చేస్తూన్నరన్నారు. పక్క రాష్ట్రం జిఎస్టి నెంబర్లు వాడుతూ గ్రామగ్రామాన దళారీ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్చగా వ్యాపారం చేస్తున్న అక్రమ వెల్నెస్ సెంటర్ లపై చర్యతీసుకోవాలని కోరారు. అదేవిదంగా మిర్యాలగూడ పట్టణం లోని యువతఎంజాయ్ పేరుతో గల్లీలను, దాబాలను,కిరాణా షాపులను,టీ స్టాల్స్ ను, నిర్మాణస్య ప్రాంతాలలో అడ్డాలుగా చేసుకొని యువత గంజాయి సేవిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గంజాయి సేవిస్తున్న వారిపై,వారికి సరఫరా చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా పెట్టి పట్టణంలో శాంతి భద్రత చర్యలను ప్రతిష్టంగా అమలు చేసి పట్టణ ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్గొండ జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెలుగు ఇందిరా ,జిల్లా కార్యవర్గ సభ్యుడు వెలుగు నాగరాజు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు బంటు యాదగిరి, వన్ టౌన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,చిలుకూరి వెంకటేశ్వర్లు,మునగాల శివ,మండల సోములు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు బంటుగిరి,నాగరత్నం, మోషంవెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ చట్టం పకడ్బందీ అమలుకు చర్యలు తీసుకోవాలి..



- కలెక్టర్‌కు సమాచార హక్కు వికాస సమితి వినతి..
- ఆర్టీఐ చట్టశీ పై పారదర్శకత పెంచాలి..
- ప్రభుత్వ కార్యాలయంలో ప్రతి ఉద్యోగి మూమెంట్ రిజిస్టర్ వివరాలు తెలపాలి..- ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు (ఆర్టిఐ ) బోర్డులు ఏర్పాటు చేయాలి..- 30 రోజుల్లోగా సమాచారాన్ని అందించాలి... గ్రీవెన్స్ డేలో కలెక్టర్‌కు వినతి.- ఆర్టీఐపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించాలి..
- డాక్టర్ యర్ర మాద కృష్ణరెడ్డి.

**నల్లగొండ, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి ):**



సమాచార హక్కు చట్టం, 2005ను పకడ్బందీగా అమలు చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని కోరుతూ సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్‌కు వినతిపత్రం, ఫిర్యాదు పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్ర మాద కృష్ణరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేసి, సంబంధిత పీఐఓ అధికారి పేరు, హోదా, సెల్‌ఫోన్ నంబర్, పూర్తి కార్యాలయ చిరునామా వంటి వివరాలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని కోరారు. ఆర్టీఐ చట్టం కింద సమాచారం కోరుతూ దరఖాస్తు చేసుకున్న పౌరులకు చట్టబద్ధమైన గడువు 30 రోజుల్లోగా సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించేలా చూడాలని, భోజన విరామ సమయాలను ప్రజలకు కనిపించేలా కార్యాలయాల్లో ప్రదర్శించాలని కోరారు. ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా కార్యాలయం నుంచి బయటకు వెళ్లే సందర్భంలో తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వ పనుల నిమిత్తం అద్దె వాహనాలను వినియోగించే ఉద్యోగులు నిబంధనలకు అనుగుణంగా ట్యాక్స్, పర్మిట్ తదితర అనుమతులు కలిగిన వాహనాలను మాత్రమే వినియోగించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జిల్లా పరిధిలోని పీఐఓలు, ఏపీఐఓలకు ఆర్టీఐ చట్టం 2005పై మరింత అవగాహన కల్పించేందుకు గ్రీవెన్స్ హాల్‌లో ప్రత్యేకంగా ఒక గంట పాటు అవగాహన సదస్సు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని సమాచార హక్కు వికాస సమితి ప్రతినిధులు కోరారు. సమాచార హక్కు చట్టంపై అధికారులు, ప్రజలకు అవగాహన పెరిగితే ప్రభుత్వ పాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు సకాలంలో సమాచారం అందే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారం పొందడం రాజ్యాంగబద్ధమైన హక్కుగా సమాచార హక్కు చట్టం కల్పించిందని, ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలు తమ సమస్యలు, ప్రభుత్వ పథకాలు, పాలనా విధానాలపై పూర్తి సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుందని సమాచార హక్కు వికాస సమితి ప్రతినిధులు తెలిపారు. ఆర్టీఐ దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాధానాలు ఇవ్వడంతో పాటు, చట్టంలోని నిబంధనలను అధికారులు పాటించేలా పర్యవేక్షణ అవసరమని కోరారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి బోగరి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ..నల్లగొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం సమర్థ అమలకు మండల కమిటీలు నియోజకవర్గ కమిటీలు జిల్లా కమిటీలు వేస్తున్నామని ఆసక్తి కలవారు సంప్రదించాలని సమాచార హక్కు చట్టం గురించి పూర్తిగా తెలుసుకోవాలని ప్రజా సమస్యలు, సమాజంలో జరుగుతున్నటువంటి అవినీతి గురించి తెలుసుకోవడానికి సమస్యలు పరిష్కరం కొరకు..జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో..తిప్పర్తి మండల అధ్యక్షులు గంటెకంపు గణేష్, తుంగతుర్తి రామకృష్ణ, కరుణ్ కుమార్ పందుల,లక్ష్మణ్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సదరం సర్టిఫికెట్లను వెంటనే రెన్యూవల్ చేయాలి

- డిఆర్ డి ఓ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, 18వ వార్డు కౌన్సిలర్ పాశం అమర్

**భువనగిరి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి),**

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో వికలాంగుల పెన్షన్ కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న,అభ్యర్థుల సదరం సర్టిఫికెట్ల రెన్యూవల్ గడువు ముగియడంతో, వారికి వెంటనే రెన్యూవల్ అవకాశం కల్పించాలని కోరుతూ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,18వ వార్డు కౌన్సిలర్ పాశం అమర్ సోమవారం డి ఆర్ డి ఓ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ.. వికలాంగుల పెన్షన్ దరఖాస్తుల కోసం సదరం సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండటంతో, ఇప్పటికే సర్టిఫికెట్ల రెన్యూవల్ తేదీ ముగిసిన అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. అధికారులు,ఈ నెల 31వ తేదీలోపు సదరం సర్టిఫికెట్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తు న్నప్పటికీ, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చే నెలలో తేదీలు కేటాయి స్తున్నారని పేర్కొన్నారు.పెన్షన్ దరఖాస్తులకు ఈ నెల 31వ తేదీ చివరి గడువు కావడంతో, రెన్యూవల్ గడువు ముగిసిన వికలాంగులందరికీ ఈ నెలలోనే సదరం సర్టిఫికెట్ల రెన్యూవల్‌కు అవకాశం కల్పించి,పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.వికలాంగుల పరిస్థితిని,దృష్టిలోఉంచుకుని అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**నాంపల్లి, ఆగస్టు, 24(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో ఆదివారం ఆటో డ్రైవర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని,అనంతరం ఆటో యూనియన్ సిఐటియు నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో అధ్యక్షుడిగా ఆవుల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా బుషపాక వెంకటేశ్వర్లు ఎన్నికైన్నారు. ఉపాధ్యక్షులుగా పగడాల అంజయ్య సహాయ కార్యదర్శిగా బైరగోని అంజయ్య గౌరవ సలహాదారుడుగా కామిశెట్టి శ్రీను మరో 28 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత సమీక్షంలో జరిగిందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.కార్మిక హక్కుల కోసం జరిగి ప్రజా పోరాటాలలో భాగస్వాములు అవుతామని ఎన్నుకున్న కార్యవర్గం తెలియజేయడం జరిగింది.



# మస్జిదే జలీల్ పూర లో జరిగే మిలాద్ - ఉన్ నబి వేడుకలు జయప్రదం చేయండి

**భువనగిరి,ఆగస్ట్ 24 (ప్రజాజ్యోతి)**

హజరత్ మొహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు అలైహివ సల్లం,మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని,పురస్కరిం చుకొని ఈనెల 25 మంగళవారం, రోజున రాత్రి 8 గంటలకు,ఈద్ మిలాద్ ఉన్ నబీ బహిరంగ సభ కార్య క్రమం.అదేవిధంగా 26 బుధవారం రోజున ఉదయం 9 గంటలకు మిలాద్ ఉన్నబి ర్యాలీ,నిర్వహించడం జరుగుతుందని జలీల్ పుర మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి తన పత్రిక ప్రకటన ద్వారా తెలియ జేశారు.ఈ సందర్భంగా,వారు మాట్లా డుతూ మంగళవారం రోజున రాత్రి 8 గంటలకు జలీల్ పుర మస్జీద్ ఆవరణలో మిలాద్ ఉన్ నబి బహిరంగ సభ కార్యక్రమం లో మత పెద్దల ధార్మిక ప్రసంగాలు ఉంటాయని అదేవిధంగా బుధవారం రోజున,ఉదయం 9 గంటలకు స్థానిక జలీల్ పుర మజీద్ నుండి మిలాద్-ఉన్న నబి ర్యాలీ ప్రారంభమవుతుందని వారు తెలిపారు. ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుం దని వారు తెలిపారు . మిలాద్,ఉన్ నబి సభా కార్యక్రమం మరియు ర్యాలీలో భువనగిరి పట్టణ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.



# పిట్టల సైదమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**నార్కట్ పల్లి, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలబడ్డారు పదవ తరగతి విద్యార్థులు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం లోని చెరువుగట్టు ఆవాస గ్రామం గుమ్మల్ల బావి గ్రామానికి చెందిన పిట్టల సైదమ్మ పరిస్థితిని గుర్తించి టెన్త్ క్లాస్ విద్యార్థులు మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసోజు కోటి, కత్తుల దాసు, చెరుకు నాగరాజు, నల్ల సర్దార్, మందుల రాములు, ఉప్పల బాలకృష్ణారెడ్డి, కుంభ మధుసూదన్ రెడ్డి, పులి పెల్లి మధుసూదన్ రెడ్డి, పులి పెల్లి శంకర్ రెడ్డి, చీర లింగస్వామి, వారాల సతీష్ పాల్గొన్నారు.




# చిన్న సన్నకారు రైతులకు పండ్ల తోటల పథకం ఒక వరం గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

- గ్రామ పంచాయతీ ఆవరణలో రూ. 6 లక్షల విలువైన చెక్కుల పంపిణీరైతుల ఆర్థిక వృద్ధికి, గ్రామ పచ్చదనానికి ప్రాధాన్యత

**దేవరకొండ,గుడి పల్లి, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి) :**

గుడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సన్నకారు, చిన్నకారు రైతుల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఎంతో దోహదపడతాయని గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో 'విబి గ్రాం జి' పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకానికి సంబంధించి సుమారు 6 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పథకం గ్రామంలోని నిరుపేద, చిన్నకారు రైతులకు ఒక వరం లాంటిదన్నారు. అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పండ్ల తోటలను అభివృద్ధి చేసుకోవాలని, తద్వారా గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, మన గ్రామాన్ని మరియు పరిసరాలను పచ్చని చెట్లతో కళకళలాడేలా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు మరియు లబ్ధిదారులైన రైతులు పాల్గొన్నారు.



# అసంపూర్తి రోడ్డు పనులు పూర్తి చేయాలని వినతి

**నాంపల్లి, ఆగస్టు, 24(ప్రజాజ్యోతి ):**

నాంపల్లి మండల కేంద్రం నుండి మల్లేపల్లి వరకు రహదారి పై కంకర పోసి వదిలేసినా రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనుల నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కోరుతూ సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో రామకృష్ణ శర్మకు వినతిపత్రం అందజేశారు. రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో రోడ్లపై గుంతలు ఏర్పడి రాకపోకలకు మరింత ఆటంకం కలుగుతోంది. రోడ్డు పనులు ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్నా పూర్తి కాకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు సైతం వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను వెంటనే పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారని తెలిపారు. రోడ్డు పనులు పూర్తయితే ప్రజలకు సురక్షితమైన రాకపోకలతో పాటు వాహనదారుల ఇబ్బందులు కూడా తొలగిపోతాయని కోరారు.



# ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

## - నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**రామన్నపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

పాత్రికేయ రంగానికి సీనియర్ జర్నలిస్టు ఎండి ఇబ్రహీం మృతి తీరనిలోటు అని నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం రామన్నపేట పాత్రికేయ బృందవ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇబ్రహీం సంతాప సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు పాత్రికేయ రంగంలో 50 సంవత్సరాలు పైగా ఒకే పత్రికలో పనిచేసిన గొప్ప వ్యక్తి ఎంపీ ఇబ్రహీం అని కొనియాడారు. ఎవరితోనూ విభేదాలు లేకుండా అందర్నీ కలుపుగోలుగా కలుపుకొని అందరి మండల లో పొందిన వ్యక్తి ఇబ్రహీం ఒక్కరేనని అన్నారు. 2018 నుండి తనకు ఎంతో సానిహితంగా ఉంటూ ఎప్పటికప్పుడు తనతో మాట్లాడుతూ పలు సమస్యలపై చర్చించేవారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయన మృతిని జీర్ణించు కోలేక పోతున్నామని అన్నారు. సీనియర్ పాత్రికేయ రంగంలో ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తు పాత్రికేయ రంగంలో నిబద్ధత కలిగిన వ్యక్తి ఇబ్రహీం ఒక్కరేనని కొనియాడారు. ఆయన మృతి ప్రతి ఒక్కరికి తీరనిలోటని ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు



అందిస్తానని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పున్న జగన్మోహన్,సిరిగి రెడ్డి మల్లారెడ్డి, ఎండి జమీరుద్దీన్, గంగుల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, పోచబోయిన మల్లేశం, ఉట్కూరి నరసింహ, బొడ్డుపల్లి వెంకటేశం, వనం చంద్ర శేఖర్, మీర్జా ఫజల్ బేగ్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహాన్, ఎండి అక్రమ్, మిర్యాల మల్లేశం, సాల్వేర్ అశోక్, కందుల హనుమంతు, మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్.. నిండు ప్రాణం బలి!

- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికుల విజ్ఞప్తి..
- ఫ్లెక్సీల ఏర్పాటులో భద్రతా ప్రమాణాలు పాటించాలంటున్న ప్రజలు..
- ప్రమాదకర ఫ్లెక్సీలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..

**నల్లగొండ ఆగస్టు 24,(ప్రజా జ్యోతి ):**





నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. దేవరకొండ రోడ్డు నుంచి గంధం వారి గూడెం వెళ్లే మార్గంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో రాజు అనే వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ సమాచారం అందుకున్న స్థానికులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి, మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనతో నగరంలో ఫ్లెక్సీల ఏర్పాటుపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. విద్యుత్ తీగలు, స్తంభాలకు సమీపంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నా భద్రతా నిబంధనలు పాటిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదకర ప్రాంతాల్లో ఫ్లెక్సీల ఏర్పాటును అరికట్టి, అనుమతులు, భద్రతా ప్రమాణాలపై అధికారులు కఠినంగా పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు. రాజు మృతితో అతని కుటుంబంలో విషాదం నెలకొనగా, బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు. మరో ప్రమాదం జరగకుండా నగరవ్యాప్తంగా ప్రమాదకర ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి

## - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ కె.నరసింహ అర్జీలను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని,వాటి పరిష్కారానికి సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి పైరవీలు,మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తూ పోలీస్ శాఖకు ప్రజలకు మధ్య మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం,వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడం,శాంతిభద్రతలను పరి రక్షించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని ఎస్పీ నరసింహ పేర్కొన్నారు.



# సమాజ సేవకులు మహంకాళి సోమయ్య పుట్టిన రోజు వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

సమాజ సేవకులు సూర్యాపేట శ్రీ వాసవి సేవాసమితి జిల్లా సభ్యులు సీనియర్ సిటిజన్ మహంకాళి సోమయ్య పుట్టిన రోజు వేడుక సోమవారం జిల్లా కేంద్రంలోనీ శ్రీ వాసవి సేవాసమితి కార్యాలయం లో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ మహంకాళి సోమయ్య సూర్యాపేట సీనియర్ సిటిజన్ లోఎన్నో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. 75 సంవత్సరాల వయసులోనూ కూడా నవ యువకుడిగా ఎన్నో సమాజసేవ కార్యక్రమాల్లో తనదైన శైలిలో పాల్గొంటున్నారని కొనియాడారు. శ్రీ వాసవి సమితి ఎల్లప్పుడూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సేవా సమితి ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్ మహంకాళి ప్రణీత్ సభ్యులు శ్రీరంగం రాము, పోలా లక్ష్మీ నారాయణ, తాటిశెట్టి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు

## - మండల స్థాయి ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట కలెక్టరేట్ ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా,మండల స్థాయిలో స్వీకరించే ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పోర్టల్‌లో నమోదు చేయడంతో పాటు, రాష్ట్ర స్థాయి ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రతి అధికారి తమ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, ప్రజలు సమర్పించిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా సమస్యలను పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు.

### మండల స్థాయి ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి

మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానికంగా పరిష్కరించగలిగే సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరిస్తే ప్రజలకు సమయం, వ్యయభారం తగ్గుతుందని పేర్కొన్నారు.

### వనమహోత్సవం లక్ష్యాలు పూర్తి చేయాలి

ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న వనమహోత్సవ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు సామూహికంగా పాల్గొని తమకు నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లా, మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో ఆగస్టు 31లోగా టీ-ఫైబర్ ఇంటర్నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### ప్రజావాణికి 68 దరఖాస్తులు

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 43 దరఖాస్తులు, ఇరిగేషన్ శాఖకు 4, మున్సిపాలిటీకి 4, డీడబ్ల్యూఓకు 3, ఇతర వివిధ శాఖలకు సంబంధించిన 14 దరఖాస్తులు ఉన్నాయని వివరించారు.దరఖాస్తులను శాఖల వారీగా పంపించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్వో ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య, సీపీఓ కిషన్, డీఎస్ఓ మోహన్ బాబు, డీపీఓ యాదగిరి, డీఏఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ఐఆర్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

## - ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ,వార్డు సభలు

## - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**సూర్యాపేట కలెక్టరేట్ ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి,ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుంచి సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని,అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని గ్రామపంచాయతీల్లో గ్రామసభలు,వార్డు పరిధిలో వార్డు సభలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సభల్లో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలోని పేర్లను చదివి వినిపించి,జాబితాలో ఏవైనా తప్పులు,అభ్యంతరాలు ఉంటే ప్రజల దృష్టికి తీసుకువచ్చి నిబంధనల ప్రకారం సరిచేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామ,వార్డు సభల నిర్వహణపై ప్రజలకు ముందుగానే విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ,వార్డు సభలు నిర్వహించాలని,బీఎల్‌వోలు తప్పనిసరిగా సభల్లో పాల్గొనాలని సూచించారు.ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు ఫారం-6, ఫారం-7, ఫారం-8 తదితర అవసరమైన దరఖాస్తు ఫారాలను సభల వద్ద అందుబాటులో ఉంచాలని తెలిపారు.గ్రామ,వార్డు సభల్లో బీఎల్‌వోలు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలోని పేర్లను చదివి వినిపించాలని,ఏవైనా తప్పులు గుర్తిస్తే వాటిని సరిచేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.సభలకు సంబంధించిన పూర్తి వివరాలను డాక్యుమెంటేషన్ చేయడంతో పాటు ఫొటోలు,రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో ఉండేలా,అనర్హులు లేదా తప్పుగా నమోదైన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,డీఆర్ఓ ప్రేమ్ రాజ్,సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్,సీ-సెక్షన్ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ,అనూష,ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం ముంచుకొస్తోంది.. కల్వర్టును బాగుచేయండి - సీపీఎం




**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రం నుంచి పెద్దరావులపల్లి మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై గ్రామ శివారులోని కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టి, వెడల్పు పెంచాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో విజయకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. చెరువులోకి వచ్చే కాల్వ వద్ద ఉన్న కల్వర్టు పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారిందన్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకోకపోవడం ఆందోళనకరమన్నారు. వెంటనే కల్వర్టుకు మరమ్మతులు చేపట్టి విస్తీర్ణాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.పోచంపల్లి నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి కూడా అధ్వానంగా ఉందని, గతంలో రహదారి మరమ్మతుల కోసం పాదయాత్ర నిర్వహించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి పోచంపల్లి వరకు రహదారి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

### సారంపల్లి మల్లారెడ్డికి నివాళి

అనంతరం పోచంపల్లి సీపీఎం కార్యాలయంలో రైతు సంఘం అఖిల భారత నాయకుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. సారంపల్లి మల్లారెడ్డి అనేక ప్రజా, రైతుయూ ఉద్యమాల్లో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. రైతు సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించడంతో పాటు పలు ప్రాజెక్టుల రూపకల్పనకు ప్రణాళికలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆయన పోరాట స్ఫూర్తితో భవిష్యత్‌లో ప్రజా సమస్యలపై మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంచాల మధు, వడ్డేపల్లి యాదగిరి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నిరూపణ, నియంత్రణ లో సీసీ కెమెరాల పాత్ర కీలకం...!

## - ఇన్చార్జి డిఎస్పి రవి

## - జ్యువెలరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25 సీసీ కెమెరాలు ప్రారంభం

**మిర్యాలగూడ,ఆగస్టు 24,( ప్రజాజ్యోతి ):**



నేరాలను అరికట్టడంలో, నిరూపించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైనదని మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పి రవి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో సోమవారం జ్యూవెలరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3.50 లక్షల వ్యయంతో పట్టణంలో ఏర్పాటుచేసిన 25 సీసీ కెమెరాలను డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జ్యూవెలరీ దుకాణాలు , పరిసర ప్రాంతాలలో భద్రతను మరింత పటిష్టం



చేయటం కోసం, దొంగతనాలు, నేరాలను అరికట్టడం కోసం నిరంతరం పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేరాలకు సంబంధించిన ఆధారాలను పక్కాగా అందించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పట్టణంలో ప్రజల భద్రతకు ముఖ్యంగా వ్యాపార సంస్థల రక్షణకు సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందన్నారు. జ్యూవెలరీ అసోసియేషన్ వారు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పట్టణ భద్రత కోసం చేపట్టే కార్యక్రమాలకు సహకరించటం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా పట్టణంలో దుకాణదారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఎం. నాగభూషణరావు, సిబ్బంది, జ్యూవెలరీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తికి ఖేలో ఇండియా సంవాద్

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆగస్టు 27న ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి. సురేష్‌రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా యువతను వర్చువల్‌గా ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు.అనంతరం యువత, క్రీడాకారులు, మై భారత్ వాలంటీర్లతో యువ సంవాద్ నిర్వహించి క్రీడలు, యువ నాయకత్వం, వికసిత్ భారత్ అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. యువతీ యువకులు ఉదయం 10 గంటలలోపు కార్యక్రమ వేదికకు చేరుకుని తమ సూచనలు అందించాలని కోరారు.మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల బృందం సభ్యులు రాజేశ్వరమ్మ, రేణుకాదేవి, స్వాతి, చందన, అనురాధ, శివశంకర్, సంతోష్‌కుమార్, వెంకట్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయి వర్ధన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ కుటుంబానికి చేయూత

**గరిడేపల్లి,ఆగస్ట్ 24,(ప్రజా జ్యోతి):**

మండలంలోని వెలిదండ గ్రామంలో బాధిత కుటుంబానికి డ్రైవర్లు చేయూతనందించి అండగా నిలబడ్డారు.వెలిదండ గ్రామానికి చెందిన డ్రైవర్ గోదాటి సైదులు ఇటీవల విద్యుత్ శాఖ గురై ఆకస్మికంగా మృతి చెందారు.కుటుంబానికి పెద్దను కోల్పోవడంతో ఆ కుటుం బం పెద్ద దిక్కున కూలిపోయింది. దీనిని గమనించిన తోటి డ్రైవర్లు తమ మానవత్వాన్ని చాటుకున్నారు.బాధిత కుటుంబానికి డ్రైవర్లు అంతా కలిసి 63 వేల రూపాయ ల ఆర్థిక సాయం అందించి తోటి డ్రైవర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆపద కాలంలో అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైదులు ఆకస్మికంగా మృతి చెందిన తమను తీవ్రంగా కలిసి వేసిందని,ఆయన కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం బాధ్యతగా భావించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కుటుంబాని కి అవసరమైన సహాయ సహకా రాలు అందిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్లు కొండ సైదులు,ఆంథోనీ కృష్ణ,ఆకుల గోపీచంద్,వేణు, నరసింహ,గోపి,సతీష్,సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రియుడి మోజులో.. భర్త ప్రాణమే తీసిన భార్య!

## - బావ కుమారుడితో అక్రమ సంబంధం.. నిలదీసిన భర్తపై కక్ష
## - పంతంగి పొలాల్లో ఘాతుకం.. కాళ్లు పట్టుకున్న భార్య, కర్రతో బాదిన ప్రియుడు
## - గంటల వ్యవధిలోనే హత్య కేసును ఛేదించిన పోలీసులు.. నిందితుల రిమాండ్
## - వివరాలు వెల్లడించిన చౌటుప్పల్ డీఎస్పీ మధు సూదన్ రెడ్డి

**చౌటుప్పల్,ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**



వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే అక్కసుతో కట్టుకున్న భర్తనే భార్య, తన ప్రియుడితో కలిసి అత్యంత దారుణంగా హతమార్చింది. చౌటుప్పల్ మండలం పంతంగి రెవెన్యూ పరిధిలో జరిగిన ఈ హత్య కేసు వివరాలను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి వెల్లడించారు.అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు శారద కొంతకాలంగా తన బావ కుమారుడైన రాపోలు శివతో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలిసిన భర్త దానయ్య పలుమార్లు ఆమెను తీవ్రంగా మందలించాడు. తమ బంధానికి అడ్డుపడుతున్నాడని కక్ష పెంచుకున్న శారద, ఎలాగైనా అతడిని అంతమొందించాలని శివతో కలిసి పథకం రచించింది.ఆదివారం ఉదయం దానయ్యను పంతంగి పరిధిలోని వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లిన శారద.. భర్త పనిలో నిమగ్నమై ఉండగా పక్కనే ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో ప్రియుడు శివతో ఏకాంతంగా గడపసాగింది. ఎంతసేపటికీ భార్య రాకపోవడంతో వెతుక్కుంటూ వెళ్లిన దానయ్య వారిద్దరినీ చూసి గట్టిగా నిలదీశాడు. దీంతో శివ వెంటనే కర్రతో దానయ్య తలపై బలంగా కొట్టాడు. ప్రాణభయంతో తప్పించుకునేందుక ు దానయ్య యత్నించగా, శారద అతడి కాళ్లను గట్టిగా పట్టుకుంది. అనంతరం శివ కర్రతో తలపై విచక్షణారహితంగా మోదడంతో దానయ్య అక్కడికక్కడే మృతిచెందాడు.హత్య అనంతరం సాక్ష్యాలు దొరక్కుండా కర్రను, రక్తపు మరకలున్న దుస్తులను గుండ్రంపల్లి చెరువులో పారేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో గంటల వ్యవధిలోనే నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసును వేగంగా ఛేదించిన సీఐ మన్మథ కుమార్, ఎస్సైలు యాదగిరి, రవీందర్,అజయ్ భార్గవ్ కానిస్టేబుళ్లు అశోక్, ఉదయ్, జంగయ్య లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# మొక్క నాటుదాం.. పచ్చదనం పెంచుదాం.

## - 25 నుంచి జిల్లాలో సామూహిక వన మహోత్సవ మొక్కలు నాటే కార్యక్రమం.. - మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణే ముఖ్యం..
## - ప్రతి ఇంటికి రెండు మొక్కలు అందించాలి... వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి కొండ సురేఖ..
## - పచ్చదనంతో నల్లగొండను హరితమయం చేయాలి..- జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



**నల్లగొండ ఆగస్టు 24,(ప్రజా జ్యోతి ):**

వనమహోత్సవంలో భాగంగా ఈ నెల 25 నుంచి జిల్లాలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలను వార్డులు, గ్రామాల వారీగా నాటేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, ప్రతి ఇంటికి రెండు మొక్కలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.మొక్కలకు తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేసి టీజీ ఫారెస్ట్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత

## – మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

## – ప్రణవానంద స్వామి ప్రబూజీ దివ్య ప్రవచనం

## – అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

**హాలియా,ఆగస్టు24(ప్రజా జ్యోతి)**

ఆధ్యాత్మికతతోనే మానవుడికి ధైనందిన జీవితంలో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ సిల్ఫీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి హాలియాలోని సీతారామచంద్రస్వామి సహిత శ్రీ స్వయంభూ భక్తాంజనేయ ఆలయం దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రణవానంద ప్రభూజీ ప్రవచన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సమాజంలో వ్యక్తులు సన్మార్గంలో పయాణించడానికి స్వాముల దివ్య ప్రవచనములు దోహదపడతాయని పేర్కొన్నారు.సమాజంలో మార్పు కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆలయ కమిటీని ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రణవానంద స్వామిని సత్కరించారు. అదేవిధంగా జానారెడ్డిని కూడా పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. భగవద్గీతే మానవుడి మనుగడకు మూలాధారం మానవుడికి మాత్రమే సమయాన్ని సద్వినియోగం చేసుకొనే శక్తి ఉందని,సన్మార్గం కోసం సద్వినియోగం చేసుకోవాలని ప్రణవానంద ప్రబూజీ సూచించారు.ఏది జరిగిన మన మంచికే జరుగుతుందనే నమ్మకం తోనే మెలగాలని,భగవద్గీత ను చదవడంతోనే మానవుడు తనకు తాను క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా తయారు అవుతాడన్నారు.కృష్ణుడు 16, 108 మందిని వివాహం చేసుకున్నాడని అంటారు.అది వివిధ స్వరూపాలు అవతారాల్లో మాత్రమే జరిగిన విషయమని గుర్తించాలన్నారు. హనుమంతుని వ్యక్తిత్వం సమాజానికి మార్గదర్శకమని వారిలో విశ్వాసం శక్తి ఎనలేనిదని అన్నారు.స్వామీజీ హాలియా రాకతో వరుణుడు కరుణించడంతో ఆలయంలో కొంత సేపు కీర్తనలు చేశారు. అనంతరం వేదికను లక్ష్మీ నరసింహా స్వామి గార్డెన్స్ కు మార్చి ప్రవచనాన్ని కొనసాగించారు.అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు కృష్ణ లీలలపై నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా శంకర్ మాస్టర్ ఆధ్వర్యంలో మహిళలచే కోలాటాలు,కంజర్లచే స్వామివారిని ఘనంగా స్వాగతించారు.తమ విన్యాసాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కోశాధికారి వెంకన్న,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కాకునూరి నారాయణ గౌడ్, పారిశ్రామికవేత్త చిట్టిప్రోలు యాదగిరి,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,చిట్టిప్రోలు కరుణాసాగర్, పేలపూడి బాలకృష్ణ,కుక్కడపు ఆంజనేయులు,లక్ష్మణ దాసు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.





# అంతరిక్షంపై విద్యార్థులకు అవగాహన

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**

మండలం దేశ్‌ముఖిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవం2026ను ఘనంగా నిర్వహించారు. భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఖగోళ శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. శ్రీరామ్ అంతరిక్షం, ఖగోళ భౌతిక శాస్త్రం, గెలాక్సీలు, సూర్యకళంకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ జి. కృష్ణవేణి, ఫిజిక్స్ హెచ్‌ఓడీ డా. కె. స్పందన, విద్యార్థులు పాల్గొన్నారు.



# మిలాద్‌ఉన్‌నబి ప్రశాంతంగా నిర్వహించాలి.. - డీఎస్పీ శివరాం రెడ్డి

**నల్లగొండ టౌన్, ఆగస్టు 24,(ప్రజా జ్యోతి):**

ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మిలాద్‌ఉన్‌నబి వేడుకలను ప్రశాంత వాతావరణంలో, సామరస్యంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ శివరాం రెడ్డి సూచించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో డీఎస్పీ పాల్గొని కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. వేడుకల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.



# సెప్టెంబర్ 1 నుంచి ముఖ గుర్తింపుతో హాజరు..

### - ఉద్యోగుల్లో సమయపాలన, పారదర్శకతే లక్ష్యం..- ప్రజలకు అందుబాటులో ఉండాలి..

### సమయపాలన పాటించాలి..- ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి..

### - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ కలెక్టరేట్, ఆగస్టు 24,(ప్రజా జ్యోతి ):**



కలెక్టరేట్ పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు సెప్టెంబర్ 1 నుంచి ముఖ గుర్తింపు యాప్ ద్వారా హాజరు విధానాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. అధికారులు, ఉద్యోగుల్లో సమయపాలన, పారదర్శకత, బాధ్యత పెంపొందించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. అధికారి నుంచి వాచ్‌మెన్ వరకు అందరూ యాప్‌లో నమోదు కావాలని, ఇకపై హాజరు ఆధారంగానే జీతాలు, ఇతర బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. 25న సామూహిక మొక్కలు నాటాలి: వనమహోత్సవంలో భాగంగా ఈ నెల 25న జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య కార్యక్రమం నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. జిల్లాలో 57.70 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 60 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో అర్హులైన లబ్ధిదారుల ప్రతిపాదనలు త్వరగా పంపాలని, అన్ని శాఖలు టి–ఫైబర్ నెట్‌వర్క్‌ను వినియోగించాలని సూచించారు. ఈ నెల 30న జరిగే నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, హాస్టళ్లలో ఖాళీలను భర్తీ చేసి విద్య, భోజనం, పరిశుభ్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, సీఎం ప్రజావాణికి సంబంధించిన 28, మండల స్థాయిలో 190 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నందున వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 116 ఫిర్యాదులు స్వీకరించారు.



# త్వరలో రెండో విడత యూనిఫామ్‌ల పంపిణీ

**గరిడేపల్లి,ఆగస్టు 24,(ప్రజా జ్యోతి):**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రెండో విడత యూనిఫామ్‌లను ఈ నెల 31వ తేదీలోపు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఎం అజయ్ తెలిపారు.సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజతో కలిసి విద్యార్థుల యూనిఫామ్‌ల తయారీ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఏపీఎం అజయ్ మాట్లాడుతూ మండలంలోని 49 ప్రభుత్వ పాఠశాలల్లో 2,675 మంది విద్యార్థులకు ఇప్పటికే ఒక్కొక్క జత యూనిఫామ్‌లను అందించినట్లు తెలిపారు.రెండో జత యూనిఫామ్‌లను కూడా నిర్ణీత గడువులోపు విద్యార్థుల కు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. విద్యార్థులలో సమానత్వ భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, అభ్యాసంపై సానుకూల ప్రభావం చూపేలా ప్రభుత్వం యూనిఫామ్‌ల పంపిణీని ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తోంద న్నారు.యూనిఫామ్‌ల నాణ్యత, సరఫరా విధానంపై ప్రధానోపా ధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు.విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రెండో విడత యూనిఫామ్‌లను కూడా గడువులోపు అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు అజయ్ పేర్కొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి..

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్- ఆర్థిక అక్షరాస్యతపై గోడపత్రిక ఆవిష్కరణ..

## - గ్రామీణ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన..

## - ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, రుణాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి..



**నల్గొండ కలెక్టరేట్ ఆగస్టు 24,(ప్రజా జ్యోతి):**

బ్యాంకులకు సంబంధించిన వివిధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.సోమవారం అయన ఆర్థిక అక్షరాస్యత అవగాహనపై రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఆయా బ్యాంకుల ద్వారా అందించే సేవలు, బ్యాంకులలో డిపాజిట్, నగదు విత్డ్రా, రుణాల మంజూరు, ప్రభుత్వం ద్వారా అందించే పథకాలకు సంబంధించిన రుణాలు ,ఇతర వివరాలను ఆర్థిక అక్షరాస్యత ద్వారా పొందవచ్చని, ఆర్థిక అక్షరాస్యత వివరాలను తెలియజేసేందుకు జిల్లాలో 9 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఈ కేంద్రాలలో పనిచేసే వారు గ్రామాలకు వెళ్లి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా ప్రజలకు ఉచిత ఆర్థిక అవగాహన సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ,శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్ .శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, తదితరులు ఉన్నారు.

# చిన్నారి సన యాస్మిన్ జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో అన్నదానం

**మిర్యాలగూడ, ఆగస్టు 24,(ప్రజాజ్యోతి):**

జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు జరినా, యజ్ఞాని దంపతుల కుమార్తే సన సుల్తాన పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం ఆవంతీపురం లోని శ్రీ సాయిగురుదత్తా వృద్ధాశ్రమంలోని మాతృ మూర్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంచిన్నారి సన యాస్మిన్ జ్ఞాపకార్థంగా వారి తల్లిదండ్రులు నిరుపేదలకు బట్టల పంపీణి,అన్నదానం చెవిటి మూగ పిల్లల ఆశ్రమం లో పండ్ల పంపీణీ వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టటంఅభినందనీయం అన్నారు. జనయేత్రీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాజ్ బాబ మాట్లాడుతూ చిన్నారి సన యాస్మిన్ దురదృష్టవత్తు మనల్ని విడిచి వేళ్ళినా నిరుపేద వృద్ధుల ఆకలి తీర్చి వారి ఆశీస్సులు పొందాలని వారి తల్లిదండ్రులు చేసే సేవా కార్యక్రమాల పుణ్యం అమెకూ దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమం లో పోగుల సందీప్, అమీర్అలి,సోహెల్, గోపి,మాణిక్యం పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్ పోటీల్లో దేశ్‌ముఖి విద్యార్థుల హవా

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14, అండర్-18 అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని దేశ్‌ముఖి మహాత్మా జ్యోతిరావు పూలే మలక్‌పేట్ కార్వాన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు.అండర్-18 విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో శ్రీనాథ్ ప్రథమ బహుమతి, వరుణ్ ద్వితీయ బహుమతి సాధించారు. షాట్‌పుట్‌లో సురేందర్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నాడు. అండర్-14 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో సంతోష్ ద్వితీయ బహుమతి సాధించాడు.విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ టి. శ్వేత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రవిశేఖర్, డీడబ్ల్యూ జ్యోష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు, పీడీలు ఎం. సతీష్, పి. హేమంత్ కుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

